06ATP09_06ATP09.qxd 09-03-2026 PM 11:47 Page 1



## సమాజాన్ని నిర్మాణంలో మహిళలదే ప్రధాన భూమిక

డి ఎం హెచ్ వో ఫైరోజా బేగం



మహిళా దినోత్సవం కేకును కట్ చేస్తున్న దృశ్యం

శ్రీ సత్యసాయి జిల్లా, మార్చి 09, ప్రభాతవార్త ప్రతినిధి

సమాజ నిర్మాణంలో మహిళలదే ప్రధాన భూమిక అని శ్రీ సత్యసాయి జిల్లా డిఎంహెచ్ ఓ ఫైరోజా బేగం పేర్కొన్నారు. సోమవారం జిల్లా ఏపీ ఎన్జీవోస్, ఎన్జీవో సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. గత రెండు రోజులుగా అమూల్య విల్లాస్ లో జరిగిన మహిళా క్రీడోత్సవాల్లో విజేత లైనటువంటి మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని తాలూకా నుండి సుమారు 400 మంది మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా వైద్యాధికారిని ఫైరోజా బేగం పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ అన్ని రంగాల్లో మగవారితో సమానంగా రాణిస్తున్నారని ఈ క్రమంలోనే కుటుంబ బాధ్యతలను కూడా ఎంతో ఓర్పుతో నిర్వహిస్తున్నారని కొనియాడారు. మహిళలు ఒక మెరుగైన సమాజం తయారు చేయడంలో భార్యగా తల్లిగా చెల్లిగా ప్రధాన భూమిక పోషిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సత్యసాయి జిల్లా ఏపీఎన్జీ జి వోస్ అధ్యక్షుడు లింగా రామ్మోహన్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని, సంఘంలో చురుకుగా పాల్గొంటున్నారని కొనియాడారు. తదనంతరం వివిధ క్రీడ లలో విజేతలుగా నిలిచినటువంటి మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు రాజేశ్వరి, ఏపీ ఎన్జీవో సత్యసాయి జిల్లా మహిళా సంఘం సభ్యులు రమాదేవి, పరిమళ, అంజులాదేవి, నాగరాణి, జయంతి, రామాంజినమ్మ, సుమలత, మానస, సత్యసాయి తాలూకా అధ్యక్షులు దేవేంద్ర, కార్యాదర్శి సూర్యనారాయణ, సహాధ్యక్షులు మురళీకృష్ణ, పిరోజ్, విజయ్, బాబా, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవం పురస్కరించుకొని

## సిడిపిఓను సన్మానించిన రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్



సిడిపిఓను సన్మానిస్తున్న రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్

అగళి మార్చి9 ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మడకశిర జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్రవకలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ మునిసిపల్ చైర్మన్ నరసింహారాజు జడ్పిటిసి ఉమేష్ ఎంపీపీ రేణుక కామరాజు కన్వీనర్ తిప్పేస్వామి తదితరులు మడకశిర ఐసిడిఎస్ సిడిపిఓ నాగమల్లేశ్వరిని ఘనంగా సన్మానించారు మహిళలు అన్ని రంగాల్లోనూ పురుషులతోపాటు పోటీపడి పనిచేస్తున్నారని ఇల్లు గ్రామం రాష్ట్రం దేశం అభివృద్ధి చెందాలంటే మహిళలకు కీలకమని మహిళలు విద్యావంతులైతే తమ పిల్లలతో పాటు కుటుంబాన్ని గ్రామాన్ని ఉన్నత స్థాయికి తీసుకోపోగల సత్తా వారికుంటుందని మహిళల గొప్పతనాన్ని కొనియాడారు ఆస్తిలో మహిళలకు వాటా కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్నిదని డ్వాక్రా సంఘాలను చంద్రబాబు నాయుడు తీసుకోవచ్చారని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం మహిళా పక్షపాతి అని తెలిపారు

## 6వ తరగతి, ఇంటర్మీడియెట్ మొదటి విద్యార్థినీలు దరఖాస్తు చేసుకోండి



ఎస్ఓ నాగరత్నభాయి

బెలుగుప్ప, మార్చి 9 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 2026-27 సంవత్సరానికి సంబంధించిన 6వ తరగతి ఇంటర్ మొదటి సంవత్సరం బైపిసి బాలికలు దరకాస్తు చేసుకోండని ఎస్ఓ నాగరత్నాభాయి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలో ఉన్న బాలికలు ఆధార్‌కార్డు, స్టడీ సర్టిఫికెట్, ఫోటో, అప్లికేషన్‌ను ఆన్‌లైన్ చేసుకోవాలని తెలిపారు. 7,8,9,10 ఇంటర్మిడియెట్ ద్వితీయ సంవత్సరం ఖాళీలను కూడా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ నెల 12వ తేది నుంచి ఏప్రిల్ 1 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

## జనచైతన్యంతో ఆర్డీటీని కాపాడు కుందాం...!



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న తుంపర్తిపరమేశ్

ధర్మవరం,మార్చి9,ప్రభాతవార్త

ఆర్డీటీ ఎఫ్సీ ఆర్ ఏ రెన్యూవల్ విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు తుంపర్తి పరమేశ్ మండిపడ్డారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేదబడుగు బలహీన వర్గాలకు ఎంతో అండగా నిలుస్తోందని, అలాంటి ఆర్డీటీని ఎఫ్సీఆర్ రెన్యూవల్ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోం దన్నారు.గత వైసీపీ ప్రభుత్వంలోనే ఎఫ్సిఆర్ఏ రెన్యూవల్ చేయకుండా ఆపివేయడం జరిగిందని, ఎందుకు రెన్యూవల్ చేయలేదంటే వారు చెప్పడం. లేదన్నారు.ఆర్డీటీ సంస్థ ఎంతో మందికి జీవనాదారంగా ఉందన్నారు. ఆర్డీటీని కా పాడాల్సి న బాధ్యత పాలకులపై ఉందన్నారు. ఇలాగే ప్రవర్తిస్తే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్డీటీకి ఎఫ్ సీఆర్ రెన్యూవల్ చేయకుండా ఉంటే కూటమి ప్రభుత్వానికి ఓటు వేయవద్దని పన్నికలలో ప్రచారం చేస్తామన్నారు. మంత్రి సత్యకుమార్ కేం ద్రంలో మోదీ, అమిత్ తెలుసు అంటారు. మరీ ఆర్డీటీ ఎఫ్సీ ఆర్ రెన్యూవల్ చేయించేలా చూడాలన్నారు. ఆర్డీటీ సంస్థ ప్రభుత్వంతో సమానంగా పనిచేస్తోందన్నారు. అదేవిధంగా స్మశాన వాటికకోసం ధర్మవరంలో 40 ఎకరాలు స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. శివారు కాలనీలలోకనీస మౌలిక వసతులు లేవని. ఇప్పటికైన మౌలిక వసతులు కల్పించేలా చూడాలన్నారు. తుంపర్తి కాలనీలో ప్రభుత్వ పాఠశాలను ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఏర్పాటుచేయాలని డిమాం డే చేశారు.మున్సిపాలిటీలో ఇరుకైన వీదులలో సీసీరోడ్లు సక్రమంగా లేవని, అలాంటి చోట అండర్ గ్రౌండ్ డ్రైనేజీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## గోరంట్ల భానురాయల్‌కు...ఆదిత్య బిర్లా అవార్డు

గోరంట్ల, మార్చి 9 ప్రభాతవార్త

గోరంట్ల పట్టణంలోని ప్రజుక్తి పెయింట్స్ ప్రొప్రైటర్ భానుప్రకాష్‌రాయల్‌కు ఆదిత్య బిర్లా కంపెనీ ఉత్తమ బిజినెస్ అవార్డును అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ పట్టణంలో 2026 సంవత్సరానికి గాను ఆదిత్య బిర్లా నిర్వహించిన నేషనల్ బిజినెస్ ప్రోగ్రాం అవార్డుల ప్రదానం కార్యక్రమంలో గోరంట్ల పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ప్రజుక్తి పెయింట్స్ ప్రొప్రైటర్ భానుప్రకాష్‌రాయల్ బిజినెస్ అవార్డును అందుకున్నట్లు తెలిపారు.

## క్యాన్సర్ నిర్ధారణ పై ఉచిత వైద్య పరీక్షలు

బాధితులకు ఉచిత సహాయం: ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం మార్చి 9 ప్రభాతవార్త



బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కాలవ

క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల తర్వాత వ్యాధి లక్షణాలు ఉన్న వారికి అవసరమైన వైద్య సేవల్లో తమవంతు సహకారం అందిస్తామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హామీ ఇచ్చారు. రాయదుర్గం పట్టణంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి కళ్యాణమండటంలో బసవతారకం స్మారక క్యాన్సర్ ఆసుపత్రి సౌజన్యంతో సోమవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహింప చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, క్యాన్సర్ వ్యాధి ఒకరికి వచ్చినా ఆ కుటుంబం మొత్తాన్ని తీవ్ర ఆవేదనకు గురి చేస్తుందన్నారు. తన తల్లికి క్యాన్సర్ వ్యాధి శోకటంతో ఆ బాధ ఎలా ఉంటుందో తనకు తెలుసన్నారు. అలాంటి ఇబ్బందులున్న కొందరికైనా తమవంతు సహకారం అందించాలన్న ఉద్దేశంతో ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఇలాంటి అవకాశాలను సద్వినియోగపరచుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

**పేదల వర ప్రసాదిని సీఎంఆర్ఎఫ్..**

రాయదుర్గంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 34 మందికి రూ.11 లక్షల విలువైన చెక్కులను సోమవారం ఆయన పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల కాలంలోనే రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా 269 మందికి రూ.2.23 కోట్లు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు అందజేయడం చాలా సంతృప్తినిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు కాలవ భరత్, పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, మండల కన్వీనర్లు కురుబ హనుమంతు,జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, కార్పొరేషన్ డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తము, మాజీ డైరెక్టర్ ్నటకశాల హనుమంతు, కురుబ ప్రశాంతి, బుళ్లారి జ్యోతి, బండి భారతి, సంపత్ కుమారి, కెపి దొడ్డి నాగరాజు, భలే శంకర్, ఎల్లప్ప,రావుత్ రాజశేఖర్,అగ్రహారం కిరణ్,ఫైతోట రామంజి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు అధికారులకు పట్టవా..

- పి జి ఆర్ ఎస్ కు డుమ్మా కొడుతున్న అధికారులు



పి జి ఆర్ ఎస్ లో అధికారులు లేని దృశ్యం

బ్రహ్మసముద్రం మార్చి 9 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే పి జి ఆర్ ఎస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజల వారి సమస్యలు అర్జీల రూపంలో అధికారులకు తెలియజేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ప్రతి సోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమం కు అధికారులు డుమ్మా కొడుతూ పీజీర్ స్ కార్యక్రమంలో నీరు గారుస్తున్నారు అన్న విమర్శలు వినిపిస్తున్నాయి వారానికొక్కసారైన అధికారులు మండల కేంద్రంలో దర్శనమిస్తారన్న ప్రజల నమ్మకాన్ని అధికారులు నీరుగారుస్తున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు పిజిఆర్ఎస్ కు దుమ్మా కొట్టిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారా వేచి చూడాలి.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

గుంతకల్లు, మార్చి 9 ప్రభాతవార్త



మదర్‌థెరిసా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

పట్టణంలోని ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా పలు రంగాల్లో రాణిస్తుండడం అభినందనీయమన్నారు. మహిళల గౌరవం కాపాడిన చోటే నిజమైన సంస్కృతి ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థిని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని చదివితే గొప్ప భవిష్యత్తు ఉంటుందన్నారు. సర్దార్ వల్లభాయ్‌పటేల్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరూప మాట్లాడుతూ ఒక మహిళ తల్లిగా ప్రేమని ఇస్తుంది, గురువుగా జ్ఞానాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. అనంతరం మదర్‌థెరిసా సేవలను కొనియాడుతూ ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిని సుజాత వారికి మెమొంటోలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఆదిలక్ష్మి, ఔట్‌సోర్సింగ్ లైబ్రేరియన్ హేమలత, విద్యార్థినిలు, మహిళలు పాల్గొన్నారు.

## పెంచిన వంటగ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలి



రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

గుంతకల్లు, మార్చి 9 ప్రభాతవార్త

పెంచిన వంటగ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఐద్వా పట్టణ అధ్యక్షురాలు జ్యోతి పేర్కొన్నారు. గ్యాస్ ధరలను నిరసిస్తూ సోమవారం ఆలూరు రోడ్డులోని సిఐటియు కాలనీలో ఐద్వా మహిళా సంఘం, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ మహిళా సాధికారత అంటూ గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు గ్యాస్ ధరలు పెంచి మహిళలకు కానుకగా ఇచ్చిందని ఎద్దేవా చేశారు. అమెరికా, ఇజ్రాయిల్ సామ్రాజ్యవాది దేశాలు ఇరాన్‌పై దాడి చేస్తున్నందున గ్యాస్, చమురు తగ్గినందువలన వంటగ్యాస్ ధరలు పెంచుతున్నామని చెప్పడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికే పెరిగిన నిత్యావసరాలతో ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి ప్రజలకు గ్యాస్‌పై 60 రూపాయలు పెంచడం బాధాకరమన్నారు. ప్రభుత్వం స్పందించి పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకీ, ఐద్వా సంఘం నాయకురాలు సుగుణ, నాయకులు చిన్నా, సాయి, కాలనీవాసులు పాల్గొన్నారు.

## బిజెపి యువ మోర్చా కార్యదర్శిగా లక్ష్మణ్‌గౌడ్



లక్ష్మణ్‌గౌడ్ (ఫైల్‌ఫోటో)

గుత్తి, మార్చి 9 ప్రభాతవార్త

గుత్తి పట్టణానికి చెందిన బండారు లక్ష్మణ్‌గౌడ్‌ను భారతీయ జనతా పార్టీ యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు సునీల్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, జిల్లా అధ్యక్షులు రాజేష్, శివతేజేశ్వర్‌రెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## రైల్వే ఉద్యోగులకు "మాన్ అఫ్ ద మంత్ " అవార్డు



మ్యాన్ ఆఫ్ ద మంత్ అవార్డు సర్టిఫికెట్ అందజేసిన గుంతకల్ డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా.

గుంతకల్ రైల్వే, మార్చి 09,ప్రభాతవార్త

గుంతకల్ రైల్వే డివిజన్‌లో మెకానికల్ విభాగానికి చెందిన ముగ్గురు ఉద్యోగులకు వారిలో శివ ప్రకాష్ ,యు.నారాయణ , టీ.నరసింహులు వారి విధుల్లో అసాధారణమైన అప్రమత్తత మరియు నిబద్ధతకు గాను"మాన్ ఆఫ్ ది మంత్" అవార్డుతో సత్కరించిన గుంతకల్ రైల్వే డివిజన్ మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా మరియు ఏ డి ఆర్ ఎం యు.సుధాకర్ లు అందజేశారు. విధి నిర్వహణ సమయంలో ఉద్యోగులు అనేక ముఖ్యమైన భద్రతా సమస్యలను గుర్తించిన వాటిలో ప్రధానంగా ప్రైమరీ ఇన్నర్ కాయిల్ స్ప్రింగ్ స్థానచలనం, కంట్రోల్ ఆర్మ్ బాటమ్‌లో పగుల్లు, ఇన్నర్ వీల్ బ్రేక్ బీమ్ విరిగిన పరిస్థితి, మరియు పివట్ లాక్ బోల్టు లేకపోవడం వంటి సమస్యలు గుర్తించి అధికారులకు వెంటనే తెలియజేయడంతో వారి అప్రమత్తకు వారు సమయానికి చేసిన గుర్తింపుకు మ్యాన్ ఆఫ్ ద మంత్ అవార్డులను ఎంపికైనట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డిఎంఇ మాణికుమార్, డీఎస్ఓ సాయి విజయ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్యాస్ ధర పెంపుకు నిరసనగా సిపిఎం ధర్నా




సిపిఎం నాయకులు ధర్నా చేస్తున్న దృశ్యం

గుత్తి, మార్చి 9 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజల నడ్డి విరిచే విధంగా గ్యాస్ ధరలను పెంచడం అమానుషమని సిపిఎం కార్యదర్శి నిర్మల విమర్శించారు. స్థానిక గాంధీచౌక్ వద్ద ఆ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం గ్యాస్ సిలిండర్లను వుంచి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఒకవైపు రష్యాతో చమురు కొనుగోలు చేయరాదని, మరోవైపు యుద్ధం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, మల్లేష్ చందు, రేవతి, జయమ్మ, ఊర్మిళ, రాము, నాగరత్నమ్మ, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఉన్నత స్థాయికి ఎదగాలి



మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

గుత్తి, మార్చి 9 ప్రభాతవార్త

నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని మండల విద్యాశాఖ అధికారి రవినాయక్ పిలుపునిచ్చారు. స్థానిక కోటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం హెచ్ఎం సుభహాన్ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓతో పాటు వక్తలు మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అంతరిక్షం స్థాయికి ఎదగారన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి విద్యార్థిని జీవితంలో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం 30 మంది మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కార్యదర్శి శ్రీధర్‌గౌడ్, ఉపాధ్యాయులు సరిత, లలితమ్మ, పద్మావతి, జలజాక్షి, ఎస్తేర్ రాణి, భాగ్యమ్మ, చంద్రకళ, రమాదేవి, జయలక్ష్మి, ఖాజా బాషా, దాదాబాష, సురేష్, కుమార్, అంపిరెడ్డి, మల్లికార్జున, సుధాకర్, రమేష్ పాల్గొన్నారు.

## 14 నుండి గుత్తి కోట ఉత్సవాలు



కమిషనర్ మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, మార్చి 9 ప్రభాతవార్త

చారిత్రక నేపథ్యం కలిగిన పురాతన గుత్తి కోట పర్యాటక ఉత్స వాలను ఈ నెల 14,15 తేదీల్లో నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయిం చిందని మున్సిపల్ కమిషనర్ జబ్బార్‌మియా తెలిపారు. స్థానిక కార్యాలయంలో ఆయన సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉత్సవాల నిర్వహణకు 50 లక్షల రూపాయల నిధులు కేటాయించిందన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి, డివిజనల్, మండల స్థాయి అధికారులతో కమిటీలను ఏర్పాటు చేశారని వివరించారు. ఈ మేరకు కోట పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, జంగిల్ క్లియరెన్స్ తదితర పనులను పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా పర్యాటకుల సౌకర్యార్థం తాగునీరు, మౌలిక వసతుల కల్పనకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి



అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ భూషణ్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

గుంతకల్లు, మార్చి 9 ప్రభాతవార్త

రాష్ట్రంలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న దాదాపు 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సురేంద్రబాబులు పేర్కొన్నారు. సోమవారం ఆ సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలోని అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ భూషణ్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తామన్న ప్రభుత్వం మాట తప్పిందన్నారు. నిరుద్యోగులకు నెలకు 3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని రెండేళ్లు గడిచినా ఊసే ఎత్తడం లేదన్నారు. వయో పరిమితి 47 సంవత్సరాలకు సడలింపు కల్పించి ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నాయకులు రంగా, అనిల్, జయరాం ఉన్నారు.

## అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ స్టేట్ ట్యాక్సెస్ ఆఫీసర్ జీవనజ్యోతిని సన్మానించిన మంత్రి



జీవనజ్యోతిని సన్మానిస్తున్న మంత్రి సవిత.

పెనుకొండ మార్చి 9 ప్రభాతవార్త

గ్రూప్ వన్ ద్వారా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ స్టేట్ ట్యాక్సెస్ ఆఫీసర్ గా నూతనంగా ఎంపికైన గోరంట్ల కు చెందిన టీచర్ దేవాంగం శ్రీనివాసులు కుమార్తె దేవాంగం జీవనజ్యోతిని మంత్రి సవిత సన్మానించారు.సోమవారం పెనుగొండ పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో మంత్రి సవిత ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవం లో దేవాంగం జీవనజ్యోతికి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రూప్ 1 లో విజయం సాధించి నందుకు అభినందిస్తు సన్మానిస్తున్నామని తెలిపారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

-'మన ఊరు-మన బడి' కరపత్రాలు విడుదలలో ఎంఈవో సి.ఎర్రిస్వామి



మన ఊరు మన బడి కరపత్రాలు విడుదల చేస్తున్న వజ్రకరూరు ఎంఈవో సి.ఎర్రిస్వామి తదితరులు

ఉరవకొండ, మార్చి 9 ప్రభాతవార్త

పిల్లలను తల్లిదండ్రులు మెరుగైన సౌకర్యాలుగల ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని వజ్రకరూరు ఎంఈవో సి.ఎర్రిస్వామి పిలుపునిచ్చారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ఉరవకొండ పట్టణానికి చెందిన జ్యూడీషియల్ డిపార్టుమెంట్ (కోర్టు) ఉద్యోగి హెచ్.బి.శ్రీనివాసులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుదలకు తనవంతుగా 5,000 ప్రచార కరపత్రాలను ముద్రించగా సోమవారం పట్టణంలో జరిగిన కార్యక్రమంలో ఎంఈవో దాత, ఉపాధ్యాయులతో కలిసి వాటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో సి.ఎర్రిస్వామి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి వర్గాల తల్లిదండ్రులు తమ పిల్లలను కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో చేర్చి ఆర్థికభారంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. నేడు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రభుత్వం సూచించిన విద్యార్హత కల్గిన ఉపాధ్యాయులతో విద్యా బోధన, ఉచిత విద్య, పాఠశాలలు ప్రారంభం కాగానే పుస్తకాలు, బ్యాగులు, యూనిఫారమ్‌లు, బూట్లు ఉచితంగా ప్రభుత్వం అందిస్తోందన్నారు. మధ్యాహ్నం పౌష్టికాహారంతో కూడిన భోజనం, విద్యార్థుల తల్లులకు తల్లికి వందనం కింద ఆర్థిక సాయం, పిల్లల్లో సృజనాత్మకతను వెలికితీసే కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా కార్యదరి ్శ బి.సి.ఓబన్న, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత ఆది రాజేష్, తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం ఉరవకొండ మండల ప్రధాన కార్యదర్శి చుక్కా రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

## ఉరవకొండ చెరువు అభివృద్ధిపై ప్రత్యేక గ్రామసభ

-మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో మారనున్న రూపురేఖలు



గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్

ఉరవకొండ, మార్చి 9 ప్రభాతవార్త

పట్టణంలోని జైనబ్బీ దర్గా పక్కనగల చెరువులో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవతో అభివృద్ధి కార్యక్రమాలు మొదలు కానున్నాయి. ఇందులో భాగంగా పట్టణంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ జరుగగా డీడబ్ల్యూఎంఏ ఏపీడీ ఆయేషా, ఎంపీడీవో బి.వి.రవి ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో షేక్ మహమ్మదర్ రఫీ, ఉపాధి హామీ ఏపీవో సుజాత హాజరయ్యారు. ఈ సందర్భంగా పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలతో చర్చించి చెరువులో చేపట్టాల్సి కార్యక్రమాలపై అభిప్రాయాలు సేకరించారు. దాదాపు 20 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, బండ్ ఏర్పాటు, జిమ్, మొక్కల పెంపకం తదితర పనులను తొలి విడతగా దాదాపు 50 లక్షల రూపాయల వ్యయంతోనే చేపట్టడానికి తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీలో పిఎం సురక్షిత మాతృత్వ అభియాన్

ఉరవకొండ, మార్చి 9 ప్రభాతవార్త



గర్భవతులకు భోజనం అందిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలోని పీహెచ్‌సీలో సోమవారం ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం జరిగింది. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ సిబ్బందితో కలిసి కార్యక్రమానికి వచ్చిన గర్భవతులకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీహెచ్‌వో నాగరంగయ్య, హెల్త్ సూపర్‌వైజర్ శేఖర్ మాట్లాడుతూ గర్భవతులు నిత్యం పౌష్టికాహారం భుజించాలని, వ్యక్తిగత శుభ్రత పాటించాలని, వేసవి కనుక ఎక్కువగా నీరు తాగాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కాగా గర్భవతులకు, వారి సహాయకులకు గ్రామానికి చెందిన దివంగత ముత్తలూరి ఉదయభాస్కర్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు ముత్తలూరి హరికృష్ణ, అల్లుడు నెట్టం సుదర్శన్, కుమార్తె హరిప్రియ, మనవడు స్కందకృష్ణ భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు, సీహెచ్‌వోలు, ఎల్‌టీ, ఫార్మసీ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షకు 135 మంది విద్యార్థులు గైర్హాజరు

కొత్తచెరువు మార్చ్ 9 ప్రభాతవార్త

ద్వితీయ సంవత్సర ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మ్యాథమెటిక్స్ పేపర్ 2 బి, ఒకేషనల్ బ్రిడ్జ్ కోర్స్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరగాయని డి ఐ ఈ ఓ చెన్నకేశవ ప్రసాద్ తెలిపారు . జిల్లా వ్యాప్తంగా 42 పరీక్ష కేంద్రాల యందు పరీక్షలు జరిగాయి. జనరల్ విద్యార్థులలో 4714 మందికి గాను 4656 మంది విద్యార్థులు హాజరు అయ్యారు. 58 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు అయ్యారు. ఒకేషనల్ విద్యార్థులలో 737 మందికి గాను 660 మంది విద్యార్థులు హాజరు అయ్యారు. 77 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. జిల్లా మొత్తం మీద 5451 మంది విద్యార్థులకు గాను 5316 మంది విద్యార్థులు హాజరు అయ్యారు.135 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. జిల్లా పరీక్ష నిర్వహణ కమిటీ సభ్యులు ఫ్లయింగ్ స్క్వాడ్, సెట్టింగ్స్ స్క్వాడ్ సభ్యులు మరియు కస్టోడియల్ అధికారులు పరీక్షా కేంద్రాలను పరిశీలించారు

## అధికారం మాది.. అడ్డుకునేదెవరు?

**- మా భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోండి**

**- తనకు న్యాయం అధికారులను కోరిన రైతు లక్ష్మిరెడ్డి**

అనంతపురం రూరల్, మార్చి 09 ప్రభాతవార్త



అక్రమంగా నిర్మిస్తున్న షెడ్డు

మా భూమిని ఆక్రమించి, అక్రమంగా షెడ్డు నిర్మిస్తున్న నాగార్జున పై చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని కొడిమి గ్రామానికి చెందిన రైతు లక్ష్మిరెడ్డి అధికారులను కోరారు. అనంతపురం రూరల్ మండలం కొడిమికి చెందిన టీడీపీ నాయకుడు ఓ రైతును బెదిరిస్తున్నాడు. పోలీసులకు ఫిర్యాదు చేసినా ఏమాత్రం తగ్గకుండా తన భూమిలో అక్రమంగా షెడ్డు నిర్మాణం చేస్తున్నాడని బాధితుడు ఆవేదన చెందుతున్నాడు. వివరాలు.. కొడిమికి చెందిన వి.లక్ష్మిరెడ్డికి కొడిమి పొలం 17891 ఈ సర్వే నంబరులో 2.79 ఎక రాల భూమి ఉంది. ఈయనకు 1990లో ప్రభుత్వం పట్టా మంజూరు చేసింది. అప్పటి నుంచి సాగు చేసుకుంటున్నాడు. 1బీలో ఆయన పేరు ఉంది. భూమిపై బ్యాంకు రుణం పొందాడు. ఈభూమి పక్కనే టీడీపీ నాయకుడు నాగార్జునకు భూమి ఉంది. ఆదివారం నాగార్జున తన భూమిలో బోరు వేయించి, షెడ్డు నిర్మాణానికి పూనుకున్నాడని బాధితుడు వాపోయాడు. అడ్డుకోబోతే ఇది నా స్థలం.. నన్నే అడ్డుకుం టావా అని బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ముందుగా సర్వే చేయిద్దామని చెబుతున్నా నాగార్జున వినకుండా దౌర్జన్యంగా పని చేస్తున్నాడని తెలిపారు. దీంతో బాధిత రైతు డయల్ 100కు ఫిర్యాదు చేశాడు. వెంటనే రూరల్ పోలీసులు వచ్చి స్టేషన్కు పిలిపించి, సర్వే పూర్తయ్యేదాకా నిర్మాణ పనులు చేయొద్దని చెప్పి పంపించారు. పోలీసుల మాట లెక్క చేయకుండా నాగార్జున నిర్మాణ పనులు చేయిస్తున్నాడని లక్ష్మీరెడ్డి వాపోయాడు.

## మహిళ లేకపోతే జీవితం శూన్యం

- ఏడిఏ జిఎం అల్తాఫ్ అలీ ఖాన్.



మహిళా అధికారులను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, మార్చి 09 ప్రభాతవార్త

మహిళ లేకపోతే సరైన జీవితమే లేదని ఏ డి ఏ జి ఎం అల్తాఫ్ అలీ ఖాన్ తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏడిఏ కార్యాలయంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి కార్యాలయంలో విధులు నిర్వహించే మహిళ అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి చెత్త సేకరణను పరిశీలించిన పంచాయితీ అభివృద్ధి అధికారి

అనంతపురం రూరల్, మార్చి 09 ప్రభాతవార్త



చెత్త సేకరణ పనులను పరిశీలిస్తున్న కార్యదర్శి హిదయాతుల్లా.

అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామపంచాయతీ లోని పంచాయతీ కార్మికులు చేపడుతున్న ఇంటింటి తడి పొడి చెత్త సేకరణ పనులను కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ అభివృద్ధి అధికారి యు.హిదయాతుల్లా సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నివసించే ప్రతి ఇంటి నుంచి పంచాయతీ కార్మికులు ప్రతిరోజు వారి ఇంటి వద్దకు వెళ్లి తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించి సేకరించిన చెత్తను చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి తరలించి అందులో నిలువ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## రుద్రంపేట గ్రామ వైసిపి సోషల్ మీడియా అధ్యక్షుడిగా షాషా వలి

అనంతపురం రూరల్, మార్చి 09 ప్రభాతవార్త



షాషా వలి

అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామపంచాయతీ సోషల్ మీడియా అధ్యక్షునిగా వైఎస్ఆర్సిపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ,ఎం ఎస్ఎస్ సేవా సంస్థ అధ్యక్షులు ఎం ఎస్ ఎస్ సాదిక్ వలి కుమారుడు షా షావలిని నియమిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత అర్బన్ మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి తెలిపినట్లు వారు తెలియజేశారు. ఈ సందర్భంగా షాషావలి మాట్లాడుతూ పంచాయతీలో పార్టీ అభివృద్ధికి మా కుటుంబం చేస్తున్న సేవలను గుర్తించి పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నా మీద నమ్మకముతో నాకు గ్రామపంచాయతీ సోషల్ మీడియా అధ్యక్షునిగా నియమించడం జరిగిందని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామంలో పార్టీ మరింత బలోపేదానికి కృషిచేసి, గ్రామంలోని వైయస్సార్సీపీ నాయకులు కార్యకర్తలపై జరుగుతున్న అన్యాయాన్ని ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా ఖండిస్తూ అదేవిధంగా గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. నా ఎంపికకు కృషి చేసిన పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డికి, అదేవిధంగా నియోజకవర్గం, గ్రామంలోని సీనియర్ సీరియల్ నాయకులకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేయడం జరుగుతుందన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న టాక్టర్లు సీజ్



పట్టుబడిన ట్రాక్టర్లను మీడియాకు చూపుతున్న పోలీసులు

కంబదూరు, మార్చి 9, ప్రభాతవార్త

కంబదూరు మండలం నూతిమడుగు గ్రామ సమీపంలోని పెన్నా నది ప్రవాహ ప్రాంతంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను సోమవారం పోలీసులు సీజ్ చేశారు. ఎస్సై లోకేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది తనిఖీలు నిర్వహించి ట్రాక్టర్లను పట్టుకున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నూతిమడుగు పెన్నా నది పరిసర ప్రాంతాల్లో పోలీసులు కట్టుదిట్టంగా నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై లోకేష్ మాట్లాడుతూ మండలంలో అక్రమంగా ఇసుకను కర్ణాటకకు తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు లేదా తరలింపు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

## సిమ్స్ హాస్పిటల్‌లో సంక్లిష్టమైన శస్త్రచికిత్స చేసిన వైద్య నిపుణులు

**- యువతికి పాంక్రియాస్ నిండా ఉన్న రాళ్ళను తొలగించిన వైద్యులు**



ఆపరేషన్ చేయించుకున్న యువతితో డాక్టర్లు

అనంతపురం రూరల్,మార్చి 09 ప్రభాత వార్త

యువతికి పాంక్రియాస్ నిండా రాళ్లు. మొత్తం రాళ్లు తీసేసిన చిన్న ప్రేగుకు క్లోమం అతికించారు నిపుణుడు డాక్టర్ ఎన్ మహమ్మద్ షాహిద్. చాలా క్లిష్టమైన శస్త్రచికిత్సని సునాయాసంగా చేసి 5 రోజులు డిశ్చార్జ్ అయిన అనిత. అనంతపురంలోని బళ్లారి రోడ్ లోని రాచానపల్లె వద్ద ఉన్న సిమ్స్ ఆసుపత్రి యాజమాన్యం అందించిన వివరాల మేరకు కొండాపురం కడప జిల్లా ప్రాంతానికి చెందిన 27 సంవత్సరాల అనిత. ఆరు నెలలుగా తీవ్రమైన కడుపునొప్పితో బాధ పడుతుండేది. వేరేచోట చూపిస్తే క్రానిక్ కాల్సిఫిక్ పాంక్రియాటైటిస్ పాంక్రియాస్ నిండా రాళ్లు చేరడం సమస్య ఉందని తెలిసింది. మందులు వాడినా ఉపశమనంలేకపోవడంతో అనంత పురం సిమ్స్ ఆస్పత్రికి వచ్చారు. ఇక్కడ అమెను పరీక్షించిన కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ మహమ్మద్ షాహిద్ ,క్రిటికల్ కేర్ వైద్య బృందం డాక్టర్ ఏ .సంజనా డాక్టర్ విజయ్ ,డాక్టర్ అరుణ్ ,డాక్టర్ గౌతమ్. ఆమెకు ప్యాంక్రియాస్ నిండా స్టోన్స్ ఉన్నాయని ఆపరేషన్ చేసి తీయాల్సి వస్తుంది అని చెప్పారు. సిమ్స్ హాస్పిటల్లో అత్యంత సంక్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా చేసి, మొత్తం రాళ్లన్నింటినీ తొలగించారు. కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ మహమ్మద్ షాహిద్. ఆసుపత్రి యాజమాన్యం మేనేజింగ్ డైరెక్టర్స్ డాక్టర్ ఎం.అశ్వత్ రెడ్డి , డాక్టర్ జి .స్వరూప్ రెడ్డి సమగ్ర సంరక్షణ కంప్రెహెన్సివే హెల్త్ కేర్ తో ఇలాంటి సంక్లిష్టమైన శాస్త్ర చికిత్సలు చేయడానికి అవసరమైన అడ్వాన్స్డ్ మెడికల్ ఈక్వయిప్మెంట్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ అనంతపురంలో అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు.

## సకాలంలో పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించండి

అనంతపురం రూరల్, మార్చి 09 ప్రభాతవార్త



పన్నులు చెల్లించాలని కోరుతున్న అధికారులు

అనంత రూరల్ మండలం రుద్రంపేటగ్రామపంచాయతీలో నివసించే ప్రజలు, పంచాయతీ పరిధిలో ఉన్న కళాశాలలు, పాఠశాలలు, అపార్ట్మెంట్ యజమానులు సకాలంలో పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని డి పీ ఓ నాగరాజు నాయుడు, డి యల్ పీ ఓ విజయ్ కుమార్,ఎంపీడీవో దివాకర్ గ్రేడ్ 1 పంచాయతీ అభివృద్ధి అధికారి హిదయాతుల్లా కోరారు. సోమవారం వారు గ్రామం లో ఇంటి పన్నులు చెల్లించని వారి వద్దకు వెళ్లి పన్నులు చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ ఉన్న పన్నులు ఈ నెల 15 లో పు వసూలు చేయించాలని కమిషనర్, కలెక్టర్ మాకు దేశాలు ఇవ్వడం జరిగిందని వారి ఆదేశాల మేరకు గ్రామంలో ఎవరైనా ఇంకా ఇంటి పన్ను నీటి పన్ను చెల్లించని వారు ఉంటే ఈ నెల 15 లో పు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలని వారు గ్రామ ప్రజలను, ప్రైవేట్ కళాశాలలో పాఠశాలల ప్రిన్సిపాల్లు, అపార్ట్మెంట యజమాలను కోరారు. గ్రామాలలోమౌలిక సదుపాయాలు కల్పించాలన్న, గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్న ప్రజలందరూ సకాలంలో పన్నులు చెల్లిస్తేనే అభివృద్ధి పనులు చేయడానికి వీలుంటుందని కావున పన్నులు చెల్లించాలని గ్రామంలోని ప్రవేట్, కళాశాల యజమానులను, ప్రిన్సిపాల్ను వారు కోరారు. ఇంకా ఎవరైనా ఇంటి, నీటి,ఇతర పనులు చెల్లించకపోతే తప్పకుండా చెల్లించాలని వారు కోరారు.

## ఇంద్రావతివద్ద హంద్రీనీవా కాలువలో రైతు గల్లంతు

ఉరవకొండ, మార్చి 9 ప్రభాతవార్త



వడ్డే శ్రీనివాసులు (ఫైల్‌ఫోటో)

మండల పరిధిలోని ఇంద్రావతి గ్రామానికి చెందిన వడ్డే శ్రీనివాసులు అనే రైతు హంద్రీనీవా కాలువలో పడి గల్లైంతయ్యాడు. పోలీస్, అగ్నిమాపకశాఖల అధికారులు, గ్రామస్థుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లో వెళితే...గ్రామానికి చెందిన రైతు వడ్డే శ్రీనివాసులుకు 3 ఎకరాల భూమి ఉండగా అందులో వ్యవసాయం చేసుకొంటూ జీవనం సాగిస్తున్నాడని అతని భార్య, ముగ్గురు ఆడపిల్లలు సంతానం ఉన్నారని సమాచారం. ఈ క్రమంలోనే సోమవారం అతను గ్రామ సమీపంలో పారుతున్న హంద్రీనీవా కాలువలో దిగినట్లు స్థానికుల కథనం. ఎంత సేపటికీ బయటకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురికాగా గ్రామ పెద్దలు పోలీసులు, అగ్నిమాపకశాఖల అధికారులకు సమాచారం అందించారు. దీంతో వారు హుటాహుటిన అక్కడికి చేరుకొని కాలువలో గాలించినా వడ్డే శ్రీనివాసులు ఆచూకీ లభ్యం కాలేదు. అతని ద్విచక్రవాహనం, బట్టలు, చెప్పులు కాలువ గట్టుపై గుర్తించారు. అతను సరదాగా నీటిలో ఈత కొట్టడానికి దిగి గల్లంతయ్యాడా లేక అత్మహత్యకు ప్రయత్నించాడా అన్నది పోలీసుల విచారణ తేలాల్సి ఉంది. వ్యవసాయంలో కోసం చేసిన అప్పులు లక్షల్లో ఉన్నాయని స్థానికులు చెబుతుండటం విశేషం.

## స్మశానవటికకు ఎల్ ఈ డి లైట్లు ఏర్పాటు

సోమందేపల్లి మార్చి 9 ప్రభాతవార్త



ఎల్ఈడి లైట్లు ఏర్పాట్లను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

ముస్లిం మైనారిటీ సోదరుల స్మశాన వటికకు మంత్రి సవిత లినిదీ లైట్ మంజూరు చేశారు, సోమవారం హిందూపురం పార్లమెంట్ తెదేపా కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు వడ్డే సూరి ముస్లిం సోదరులతో కలిసి సోమందేపల్లి లోని ఈద్గా వద్ద లినిదీ లైట్లు వేయడానికి స్మశానన్ని పరిశీలించారు, ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ముస్లిం సోదరుల స్మశానవటికలో కాలం చేసిన వారిని పూడ్చడానికి సమాధి తవ్వడానికి ఇబ్బంది అవుతుండటం తో ఈ విషయాన్నీ ముస్లిం సోదరులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు, మంత్రి ఆదేఆల మేరకు స్థలాన్ని పరిశీలించి, వెంటనే లైట్లు వేస్తామన్నారు, మంత్రి సవితకు ముస్లిం మైనారిటీ సోదరులు ధన్యవాదములు తెలిపారు,ఈ కార్యక్రమం లో జామియా మజీద్ ముత్తువలి మొహమ్మద్, కార్యదర్శి మేస్త్రి అక్రం బాషా, మేస్త్రి చాంద్ బాషా, నూని షబ్బీర్, బిలాల్ మజీద్ సభ్యులు మేస్త్రి నజీర్, అన్సర్, ఫరీద్,అజాద్, రిజ్వాన్, ఫౌజియ మజీద్ సభ్యులు మన్సూర్, ఖాన్ బాబా, మీడియాసమాచార ప్రతినిధి బాబా ఫకృద్దీన్, చిరంజీవి పాల్గొన్నారు.

## ఇంటి పన్నును వసూళ్లలో పాల్గొన్న ఎంపిడిఓ

అగళి, మార్చి 9 ప్రభాతవార్త

మండలంలోని ఇనగలూరు పంచాయితీలో ఇంటి పన్ను వసూలును ఎంపిడిఓ గంగాధర్, డిప్యూటీ ఎంపిడిఓ రెడ్డి ప్రకాష్ తనిఖీ చేశారు. ప్రజలు ఇంటి పన్నును చెల్లించాలని ఎంపిడిఓ అన్నారు. పన్నును చెల్లించి పంచాయితీకి అవసరమైన సామాజిక పనులు విద్యుత్, డ్రైనేజీ, రోడ్లు లాంటివి పనులు చేసుకోవచ్చని, ఇంటి పన్నునుచెల్లించి ఆదర్శంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి పరమేష్ ఉన్నారు

## అర్జీల పరిష్కారంలో ప్రజల సంతృప్తి స్థాయి పెంచాలి

- జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

పుట్టపర్తి(కలెక్టరేట్), మార్చి 9, ప్రభాతవార్త

ప్రతి సోమవారం నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీల పరిష్కారంలో ప్రజల సంతృప్తి స్థాయి పెంచాలని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్వో విజయసారధి, ఎస్డీసీ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీఓ సువర్ణ ప్రజల నుండి 265 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్ లేకుండా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం త్వరిత గతిన ప్రజల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## కష్టాల్లో ఉన్న కార్మికుడిని ఆదుకున్న ఎమ్మెల్యే రాజు

**పాదరక్షకులు కుట్టే కార్మికుడికి రెండు లక్షలు ఆర్థిక సాయం**



పాదరక్షల షాపును రిబ్బన్ కట్ చేసి అందజేస్తున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

మడకశిర టౌన్ మార్చి 9 ప్రభాతవార్త

కష్టాల్లో ఉన్న కార్మికుడు రామంజీ ని రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేసి ఆ కుటుంబాన్ని జిల్లా అధ్యక్షులు, టిటిడి బోర్డు మెంబర్,ఎమ్మెల్యే రాజు ఆదుకున్నారు. మడకశిర పట్టణంలోని రాజీవ్ గాంధీ సర్కిల్ సమీపంలో పాదరక్షకులు కుట్టుకొని జీవనం సాగిస్తూ వస్తున్నాడు. ఈ పెద కుటుంబాన్ని చూసి చలించి పోయిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పాదరక్షకుల కుట్టుకొని కార్మికుడు రామంజికు రాజీవ్ గాంధీ సర్కిల్లో రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబాన్ని ఆదుకున్నారు. సోమవారం సాయంత్రం కార్మికుడు రామాంజి కు పాదరక్షలు షాపును నూతనంగా నిర్మించి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు చేతులమీదుగా రిబ్బన్ కట్ చేసి రామంజి, కుటుంబానికి తాళాలు అప్పగించారు, కార్మికుడు రామాంజి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా నేను ఎర్రని ఎండలో ఫుట్‌పాత్ పై చెప్పులు కుట్టుకొని జీవనం సాగిస్తూ వస్తున్నాననిఅన్నారు. నా కష్టాన్ని చూసి అర్థం చేసుకొని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేసి నా కుటుంబాన్ని పోషించుకునేలాగా చెప్పుల షాపులు పెట్టించారని నేను మా కుటుంబం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు ఎంతగానో రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి. రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ. మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు. జిల్లా అధికార ప్రతినిధి నాగేంద్ర. మాజీ సర్పంచ్ చంద్రప్ప.కౌన్సిలర్లు ఉమా శంకర్. సుజాత. ప్రభావతి.పార్వతమ్మ. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రాతమ్మ రాజా. విక్రమ్.భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

- జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

పుట్టపర్తి, మార్చి 09, ప్రభాతవార్త



ఫిర్యాదు ధరల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్) కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులను విచారించి న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ భరోసా కల్పించారు. సోమవారం పుట్టపర్తిలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. ముఖ్యంగా కార్యక్రమానికి వచ్చిన వికలాంగుల వద్దకు జిల్లా ఎస్పీ స్వయంగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి ఈ ఫిర్యాదులకు తక్షణమే న్యాయం చేయాలని ఆదేశించారు. నిర్ణీత గడువులోగా చట్టబద్ధమైన పరిష్కారం చూపాలని ఎస్పీ సూచించారు. ప్రజల ఫిర్యాదులను పూర్తిస్థాయిలో విచారించి, మొదటిసారే చట్ట పరిధిలో పరిష్కారం చూపే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 63, ఫిర్యాదులు రాగా, వాటిలో కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, ఆర్థిక వివాదాలు మరియు ఇతర వ్యక్తిగత, సామాజిక సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను ఎస్పీ కి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అంకిత సురాన, సీఐలు లక్ష్మీకాంత్ రెడ్డి, బొజ్జప్ప, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవ్

**విజయవాడ హెల్త్ డిపార్ట్ మెంట్ జాయింట్ కమిషనర్ రమేశ్ నాథ్**



రోగులతో మాట్లాడుతున్న రమేశ్ నాథ్

ధర్మవరంటౌన్ , మార్చి 9 ప్రభాతవార్త

ధర్మవరం ప్రభుత్వాస్పత్రిలో ఎవరైనా రోగులకు ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తప్పవని విజయవాడ హెల్త్ డిపార్ట్మెంట్ జాయింట్ కమిషనర్ రమేశ్ నాథ్ హెచ్చరించారు. సోమవారం ఆయన స్థానిక ప్రభుత్వాస్పత్రిని ఆకస్మికంగా తనిఖీచేశారు. ముందుగా రిజిస్టర్ ను తనిఖీ చేసి ఓపీ విభాగాన్ని పరిశీలించారు. అనంతరం ఆస్పత్రిలో పలు వార్డులను పరిశీలించారు. ఆస్పత్రిలో వైద్యసేవలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని రోగులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మరిన్ని సేవ్నలదించడానికి ఆస్పత్రిలో రూ.50లక్షల వరకు నిధులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ నిదుల ద్వారా ఆస్పత్రిలో చిన్నిచిన్న సమస్య లను పరిష్కరించేందుకు అవసరమైన ఎమర్జెన్సీ మెడిసిన్స్ కొనుగోలు చేయ దానికి ఉపయోగించుకోవచ్చన్నారు. ఆస్పత్రి కమిటిసభ్యుల ఆమోదంతో ఈ నిదు లను వినియోగించుకోవచ్చన్నారు. అదేవిధంగా ఆస్పత్రిలో అన్ని విధాల స్పెష ాలిస్టు డాక్టర్లు అందుబాటులో ఉన్నారని, ఎన్టీఆర్ వైద్యసేవ పథకంద్వారా ఎక్కువ మంది పేషెంట్లు ప్రభుత్వ ఆస్పత్రికిరావడానికి అందరు సహకరించా లన్నారు. ఈయన వెంట ఆస్పత్రి సూపరింటెండెంట్ తిప్పేంద్రనాయక్, అభివృద్ధికమిటి సభ్యులు డాక్టర్ నరసంహులు, గుండాపుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వాటర్ ప్యూరిఫైయర్లు పంపిణీ



వాటర్ ప్యూరిఫైయర్లను పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్, కెనరా బ్యాంక్ అధికారులు

పుట్టపర్తి (కల్చరల్), మార్చి 09, ప్రభాతవార్త

కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) నిధుల క్రింద కెనరా బ్యాంక్ సహకారంతో సంక్షేమ వసతి గృహాలలోని విద్యార్థులకు పరిశుద్ధమైన తాగునీరు అందించేందుకు 10 వాటర్ ప్యూరిఫైర్లను జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ చేతులమీదుగా పంపిణీ చేశారు. వీటి ద్వారా వసతి గృహాలలో నివసిస్తున్న విద్యార్థులకు పరిశుభ్రమైన, సురక్షితమైన తాగునీరు అందించబడుతుందనీ జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ బ్యాంకుల సిఎస్ఆర్ నిధుల సహకారంతో జిల్లాలోని 62 బీసీ ఎస్సీ ఎస్టీ సంక్షేమ వసతి గృహాలకు సుమారు రూ.12,50,000/ విలువైన వాటర్ ప్యూరిఫైయర్ లను అందచేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ రీజినల్ మేనేజర్ శ్రీనివాసులు, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రమణ కుమార్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి రాజేంద్ర కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అప్రకటిత విద్యుత్ కోతలు.. ఆందోళనలో అన్నదాతలు

- పేరుకు తొమ్మిది గంటల విద్యుత్ గంటల కొద్దీ కోతలు

- రైతులకు మిగులుతున్న బాధలు



విద్యుత్తు ఉప కేంద్రం ముందు నిరసన తెలుపుతున్న రైతులు

రొళ్ల మార్చి9 (ప్రభాతవార్త)

ఓ వైపు భానుడి భగభగలు.. మరోవైపు అప్రకటిత విద్యుత్ కోతలు...వెరసి వేసవి తొలినాళ్లలోనే ప్రజలకు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. పేరుకు తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా అని ప్రభుత్వం చెబుతున్నా... గంటల కొద్దీ కోతలు విధిస్తున్నారు. నీరందక పంటలు ఎండిపోవడంతో రైతుకు గుండెకోతే మిగులుతుంది. ఈ మేరకు వ్యవసాయానికి వచ్చే త్రీఫేజ్ విద్యుత్ సరఫరాలో విధిస్తున్న కోతలను నిరసిస్తూ సోమవారం రొళ్ల మండలం బిజీ హళ్లి విద్యుత్ సబ్ స్టేషన్ ముందు మల్లీన మడుగు గ్రామ రైతులు రాజన్న, రంగనాథ్, సంతోష్, నారాయణప్ప, బొమ్మన, బండి రమేష్, అంబరీష్, భోజరాజ్, హెద్ది కాంత్ తదితర రైతులు కలిసి విద్యుత్ ఉపకేంద్రం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసాయానికి 9 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం గొప్పగా చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అమలు చేయడం లేదన్నారు. కొన్ని రోజులుగా వేళాపాళా లేని విద్యుత్ కోతల కారణంగా పంటలకు నీరందక పెండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదన్నారు. నాలుగైదు రోజులు ఇలాగే కొనసాగితే చేతికందే పంటలు ఎండిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోతలు లేని కరెంట్ ఉందన్న ధీమాతో రెతులు పెద ఎత్తున పంటలు సాగు చేసామన్నారు. వేళాపాళా లేని విద్యుత్ కోతల కారణంగా ఉక్కపోతతో జనం అల్లాడుతుంటే... నీరందక పంటలు ఎండిపోతున్నాయి. గత 15 రోజులో నుంచి కరెంట్ కోతలు అధికంగా ఉన్నా... డిమాండ్ కు తగ్గట్టు ప్రభుత్వం విద్యుత్ సరఫరా చేయడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తొమ్మిది గంటలు కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్తు సరఫర చేయాలని రైతులు కోరారు.

## మహిళలు ఆర్థికంగా బలపడాలి



కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే హెచ్ వి వెంకటేష్

పావగడ, మార్చి 9 ప్రభాతవార్త

నేటి సమాజంలో మహిళలు ఆర్థికంగా బలపడాలని అప్పుడే కుటుంబ అభివృద్ధితోపాటు సమాజాభివృద్ధి జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్ పేర్కొన్నారు సోమవారం జిల్లా, తాలూకా ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఎస్‌కె బయలురంగ మందిరంలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడారు దేశ అభివృద్ధి జరగాలంటే మహిళల పాత్ర ప్రాముఖ్యమన్నారు. మహిళా సంఘాల ద్వారా మహిళలు రుణాలను పొంది చిన్న చిన్న పరిశ్రమలు నెలకొల్పి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంబన కోసం అనేక పథకాలను ప్రవేశపెడుతున్నదని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తాలూకాలో ఇల్లు లేని నిరుపేద మహిళలను గుర్తించి త్వరలోనే వెయ్యి మంది మహిళలకు ఇంటి స్థలాలను కేటాయించి ఇళ్లను కూడా నిర్మించి ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు మహిళలు తమ సమస్యలు ఏమైనా వుంటే పరిష్కరించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని మీ సమస్యలను తమ దృష్టికి తేవాలన్నారు. పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం తాలూకాలో లోన్ల ను మంజూరు చేస్తామన్నారు. లక్ష లీటర్ల సేకరణ ధ్యేయంగా పెట్టుకుని తాలూకాలో పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు తాలూకాలో వివిధ అభివృద్ధి పనులను వివరించారు. త్వరలోనే వాడు ఉత్సవాన్ని నిర్వహించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి వెంకటరమణప్ప, ఈవో మధుసూదన్, బిఇఓ రేణుకమ్మ, పావగడ మున్సిపల్ మాజీ అధ్యక్షులు రాజేష్, శంకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ టెంకాయ రవి తదితరులు పాల్గొన్నారు. దాదాపు 3,వేల మంది దాకా మహిళలు కార్యక్రమానికి హాజరైనారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన బ్రిలియంట్ పాఠశాల విద్యార్థులు

ధర్మవరంటౌన్ , మార్చి 9 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం అనంత విద్యానికేతన్ పాఠశాలలో ఆదివారం జరిగిన మాస్టర్ వారి అబాకస్ అండీ వెడిక్ మ్యాథ్స్ జిల్లాస్థాయి పోటీల్లో ధర్మవరంకు చెందిన బ్రిలియంట్ పాఠశాల ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు ఆ పాఠశాల కరస్పాండెంట్ సీవీశేషు తెలిపారు. పాఠశాలలో చదువుతున్న శ్రావ్యచౌదరి, పృధ్వీక, సాయిచైతన్య, మహేంద్ర ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. వీరు త్వరలో జరిగే రాష్ట్రస్థాయిపోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులను సోమవారం పాఠశాలలో కరస్పాండెంట్ తోపాటు ఉపాధ్యాయులు అభినందించారు.



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

